నవతెలంగాణ
మహబూబ్‌నగర్
సోమవారం | సెప్టెంబర్ 30. 2024 | www.navatelangana.com

అక్టోబర్ 1న ఏచూరి సంస్మరణ సభ

నవతెలంగాణ- మహబూబ్ నగర్



సీపీఐ(ఎం) అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ అక్టోబర్ 1న మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో నిర్వహిస్తున్నట్టు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. రాములు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎంపీ మధు, మాజీ ఎమ్మెల్సీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుకుపల్లి సీతారాములు ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు జిల్లా కమిటీ వెల్లడించిందన్నారు. అదేవిధంగా కవి వాగ్దేవి కారుడు ఎమ్మెల్సీ గోరంటి వెంకన్న, ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జై మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి శ్రీనివాస్ గౌడ్ జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ రవి కుమార్, ప్రభుత్వ న్యాయవాది బి.జనార్ధన్, ఒలంపిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్, సీపీఐజిల్లా కార్యదర్శి బాలాకిషన్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఆర్.రామ్ రెడ్డి హజరౌతున్నట్టు జిల్లా కమిటీ తెలిపిందన్నారు. ఈసభకు జిల్లాలోని పార్టీనాయకులు, కార్యకర్తలు అభిమానులు సానుభూతిపరులు హజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతన అమలు చేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ- జడ్చర్ల

కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత కల్పించి, కనీస వేతన అమలు చేయాలనిసీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ అన్నారు. సోమవారం చలో హైదరాబాద్ అంజయ్య భవన్ ముట్టడి సందర్భంగా ఆదివారం సీఐటీయూ మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జడ్చర్లలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ దేశవ్యాప్తంగా సెప్టెంబర్ నెలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కార్మికుల సమస్యలపై సర్వే నిర్వహించామన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు,నాన్‌పర్మినెంట్ ప్రభుత్వ సంస్థల శాఖల్లోని కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ యూనివర్సిటీ, నాన్‌టీచింగ్, మున్సిపల్, గ్రామపంచాయతీ తదితర స్థానిక సంస్థల్లో విద్యా ,వైద్య, ఆరోగ్య రంగం ,విద్యుత్తు, ఆర్టీసీ తదితర రంగాల కార్మికుల సమస్యలపై సెప్టెంబర్ ఐదు నుండి రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా సర్వేలు నిర్వహించామన్నారు. అందులో కార్మికులకు కనీస వేతనాలు, సెలవులు, కనీస వసతులు, ఎలాంటి భద్రతలేదని విషయాలు మాదృష్టికి వచ్చాయన్నారు.ఎనిమిది గంటల పనిని 12,14 గంటలకు పెంచ బోతుందన్నారు.కనీస వేతనాలు రూ.26 వేలు అమలు పరచాలని, పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ 30న చలో అంజయ్యభవన్ హైదరా బాదుకు అన్ని రంగాల కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఇందులో మున్సిపల్ యూని యన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎర్ర నరసింహులు, వెంకటేష్ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు తెలుగు సత్తయ్య, కృష్ణ,సాగర్,మహేష్ పాల్గొన్నారు.

ఎస్ఎస్‌డీ ప్రాజెక్టును ప్రారంభం



నవతెలంగాణ బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో స్పెక్ట్రా వెంచర్లో ఎస్ఎస్‌డి 15 ఎకరాలలో వెంచరును ఎస్ఎస్‌డి ప్రాజెక్టు ఎండి దేవేందర్ ఆదివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు దగ్గర 44వ జాతీయ రహదారికి ప్రక్కన రైల్వే స్టేషన్ సకల సదుపాయాలు కలిగి ఉన్న ఈ వెంచర్‌లో ప్లాట్లు కొన్నవారికి, సరసమైన ధరలకు ప్లాట్లు విక్రయించబడుతున్నావని ఆయన అన్నారు. త్వరలోనే ట్రిబుల్‌ఆర్ వస్తుందని, ప్లాట్లు కొనుగోలు చేసేవారు తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి బ్యాంకులలో లోన్ సౌకర్యం కూడా కలుగుతుందని ఆయన సూచించారు..

క్రీడారంగానికి పూర్వ వైభవం తెస్తాం

- ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్‌పి వెంకటేశ్



నవ తెలంగాణ-మహబూబ్ నగర్

అందరి సహకారంతో జిల్లాలో క్రీడారంగానికి పూర్వ వైభవం తీసుకొస్తామని ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్‌పీ.వెంకటేశ్ అన్నారు. జిల్లా కేంద్రం న్యూటౌన్‌లోగల సుబాష్ కాంప్లెక్ లో హనుమాన్ యూత్ క్లబ్ కార్యదర్శి పుట్టి సురేష్ చందర్, ఫ్రెండ్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘానికి అధ్యక్షుడిగా ఎన్నికైయ్యారు.ఈ సందర్భంగా ఎన్‌పీ వెంకటేశ్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో ప్రభుత్వం క్రీడల పట్ల నిర్లక్ష్యం వహించిందన్నారు. స్వతహాగా ఫుట్‌బాల్ క్రీడాకారుడైన సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడలకు పెద్దపేట వేస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, క్రీడల సలహాదారులు ఏపీ.జితేందర్ రెడ్డి,,శాట్ చైర్మన్ శివసేనారెడ్డి జిల్లాకు చెందిన వారేనని తెలిపారు. వారి సహకారంతో క్రీడారంగం అభివృద్ధి కోసం కృషి చేద్దామన్నారు. ప్రతి మూడు నెలలకోసారి జిల్లాలో అంతర్ జిల్లా క్రీడా టోర్నీ నిర్వహించుకుందామన్నారు.ఈ డిసెంబర్ లేదా జనవరిలో జిల్లాకు చెందిన దాదాపు వెయ్యి మంది సీనియర్ క్రీడాకారులకు సన్మానించామన్నారు. అనంతరం హనుమాన్ యూత్ క్లబ్ అధ్యక్షులు వి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణానికి చెందిన రిటైర్డ్ పీడీ బాలయ్య, బేగ్ ఇతర పీటీలు క్రీడారంగానికి చేసిన సేవలను కొనియాడారు.అనంతరం ఎన్పీ, వెంకటేశ్ ను పలువురు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హనుమాన్ యూత్ క్లబ్ కార్యదర్శి సురేష్ చందర్, ఉపాధ్యక్షులు వీఎస్ఆర్కే,ప్రసాద్, రమేష్ చందర్, దామోదర్ రెడ్డి, నర్సింలు, సంయుక్త కార్యదర్శి తిరుపతయ్య, కోశాధికారి రామాంజనేయులు, ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ముత్యం గురుస్వామి. రాంచందర్ తోపాటు జిల్లా బాస్కెట్ బాల్ సంఘం అధ్యక్షులు జాకీర్ అడ్వకేట్, సీనియర్ క్రీడాకారులు అమీనుద్దీన్, దస్తగిరి ఖాన్, చెన్న వీరయ్య, జగదీష్ చందర్, సమద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మహాజన సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ- నవాబ్‌పేట

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యన్మంగండ్ల కార్యాలయంలో మహాజన సర్వసభ్య సమావేశం ఉంటుందని సీఈఓ హన్మంతు తెలిపారు. 2023-24 ఆర్థిక లావాదేవీలు, ఎప్రిల్ నుండి నేటి వరకు ఐదు నెలల లావాదేవీల ఖర్చుల గురించి తనిఖీ నిర్వహించడం జరుగుతుందని సీఈఓ హన్మంతు చేప్పారు. సమావేశానికి డైరెక్టర్లు, రైతులు, హాజరు కావాలని ఆయన కోరారు.

కష్టపడే తత్వం ఉంటే తప్పక ఫలితం : ఎమ్మెల్యే యెన్నం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్



ప్రతి ఒక్కరిలో కష్టపడే తత్వం ఉన్న ప్రతి ఒక్కరికి తప్పక ఫలితం ఉంటుందని ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం అంబేద్కర్ కళాభవనంలో డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్, ట్రైకార్ చైర్మన్‌కి సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1976 లో బంజారాలు సంఘటితంగా ఉద్యమం చేస్తే నాడు రిజర్వేషన్ సాధన సాకారం జరిగిందన్నారు.ఈ లంబాడి జాతి వెనకబాటు తనసాన్ని రూపుమాపేందుకు మళ్లీ బెల్లయ్య నాయక్ నాయకత్వంలో మాతాండా మా రాజ్యం అనే నినాదంతో మారుమోగిందని ఆయన స్పష్టం చేశారు. ఒక లక్ష్య సాధన కోసం,తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో నిస్వార్థంగా 5000 కిలో మీటర్లు పాదయాత్ర చేశారు.తెలంగాణ భావజాలాన్ని ప్రజలకు అందించిన గొప్ప నాయకుడు బెల్లయ్య నాయక్ అని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డాక్టర్ సుజాత బెల్లయ్య నాయక్, ముడావత్ రాంబల్ నాయక్, ముడావత్ రఘు నాయక్ , కైలాశ్ నాయక్, అంజయ్య గౌడ్, ఇస్లావత్ చందర్ నాయక్, రాములు నాయక్, రాజు నాయక్, డాక్యా నాయక్, తులసి రాం నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి సభ్యులు పాల్గొన్నారు.

అక్రమార్కులను వణికిస్తున్న హైడ్రా

- సరి సముద్రం పెద్ద చెరువు కబ్జాదారుల్లో గుండె దడ
- జిల్లాలకు హైడ్రా వస్తే మొదట కుల్చేది పెద్ద బంగ్లాలు, ఫాంహౌజులే
- అక్రమార్కుల ఆగడాలను అరికట్టాల్సిందే : ప్రజాసంఘాలు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కేసరి సముద్రం పెద్ద చెరువు తాళ్లచెరువు శిఖం భూములు అక్రమ కట్టడాలకు నిలయంగా మారింది. ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో కబ్జా చేసుకుని కొంతమంది రియల్ మాఫియా పెద్దబంగ్లాలు ఫాం హౌస్‌లు నిర్మించుకున్నారు. ఇప్పుడు అందరి దృష్టి ఆ నిర్మాణాలపై పడింది.హైదరాబాద్ మాదిరిగా మహబూబ్‌నగర్ లో హైడ్రా కూల్చివేతలు ప్రారంభిస్తే మొట్టమొదట కూల్చేది ఫాంహౌజ్‌లేనని, అదే జరిగితే అక్రమార్కుల గుండెల్లో రైళ్లు రైళ్లు పరుగెత్తుతాయి.అందుకే జిల్లాకు హైడ్రా రాకుండా వచ్చినా...తమబంగ్లాలుసురక్షితంగా ఉండటానికి అధికారపార్టీ నాయకులతో రియల్ మాఫియా మంతనాలు జరుపుతున్నట్లు... విశ్వసనీయ సమాచారం

నవతెలంగాణ
-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



చెరువులు, కుంటలను లక్ష్యంగా చేసుకొని రియల్ మాఫియా పెద్ద బంగ్లాలు ఫాం హౌస్ లను నిర్మించుకున్నది.ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్ లో అక్రమ నిర్మాణాల వల్ల ఊరికి అదేరువైన చెరువులు నామరూపాలు లేకుండా పోయాయి. ప్రధానంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి సమీపాన ఉన్న కేసరి సముద్రం లో అక్రమాలు చూస్తే విస్మయం కలుగుతుంది. రియల్ మాఫియా శిఖం భూములను ప్లాట్లుగా మార్చి అమ్మడమే కాక పెద్ద ఫామ్ హౌజ్ లను నిర్మించుకున్నారు. నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీజ శ్యామ్ నిర్మించుకున్న ఫాంహౌస్ బఫర్ జోన్ ఎఫ్టిఎల్ పరిధిలోనే ఉంది.అప్పట్లో మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి ఇది అక్రమ నిర్మాణం అని గ్రీన్ ట్రిబ్యునల్ లో ఫిర్యాదు చేశారు.అయినా అక్రమార్కులు వెనక్కి తగ్గలేదు.పెద్ద బంగ్లాను నిర్మించుకోవడమే గాక సుందరమైన పార్కును ఏర్పాటు చేసుకున్నాడు. భవనంలోనే ఈత కొలను సైతం ఏర్పాటు చేసుకొని విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు.ఈ నిర్మాణంతోపాటు మరో 31 నిర్మాణాలు అక్కడ వెలిశాయి.



వీటిని తొలగించాలని గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశించినా తిరిగి హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. ఇప్పుడు జిల్లాకు హైడ్రా వస్తే అక్రమ నిర్మాణాలను కూల్చడానికి బుల్డోజర్ వస్తుందన్న భయంతో బంగ్లా యజమానులు వణికి పోతున్నారు. ఇక తుమ్మలకుంట పుట్నాలకుంట సైతం కబ్జాకు గురైంది. ఇక్కడ ఇండ్లతో పాటు ఇటుక బట్టీలు ప్రైవేటు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. వీటన్నిటిని హైడ్రా తొలగించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పెద్ద చెరువు పరిస్థితి మరింత దనియంగా మారింది.90 ఎకరాలు ఉన్న పెద్ద చెరువు 40 ఎకరాలకు కుంచించుక పోయింది. సమీప ప్రాంతమైన ఎఫ్టిఎల్ బఫర్ జోన్లో 60 కి పైగా నిర్మాణాలు ఉన్నాయి. ప్రైవేటు పాంశాలలు బేకరీ కంపెనీ తోపాటు ఇతర నిర్మాణాలు వెలిశాయి. ఎఫ్ టిఎల్ పరిధి నిర్ణయించి దిమ్మెలు సైతం కట్టారు. అయినా అక్రమాలు ఆగడం లేదు. వనపర్తి జిల్లా కేంద్రంలోని తాళ్లచెరువు సైతం అక్రమార్కుల చేతుల్లో చిక్కిపోయింది.గత పది సంవత్సరాలుగా రియల్ మాఫియా అక్రమ నిర్మాణాలు చేస్తూ శిఖం భూములను కబ్జా చేస్తున్నారు. అధికారులు నోటీసులు ఇచ్చినా అక్రమార్కులు స్పందించడం లేదు. గత పాలకుల పుణ్యమానని శిఖం భూములకు భద్రత లేకుండా పోయింది.అక్రమార్కులకు అండదండలు ఉంటూ గత పాలకులు ఉదాసీన వైఖరి వల్లే చెరువులు చెరకు గురయ్యాయి. జిల్లాకు హైడ్రా వస్తుందన్న ప్రచారం జరగడంతో అక్రమార్కులు పైరవీ కారులతో కలిసి హైడ్రా రాకుండా చూడాలనే విధంగా పైరవీలు మొదలుపెట్టారు. ఈ చెరువులో 50 అక్రమాలు జరిగినట్లు మున్సిపల్ ఇరిగేషన్ అధికారులు గుర్తించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమణ దారులపై ఎలాంటి చర్యలు తీసు కుంటుందో వేచి చూడాలి.



ఉన్న చెరువుల రక్షణ చర్యలు చేపట్టాలి

కేసరి సముద్రం అక్రమార్కుల చెరలో ఉంది. వీరి నుంచి శిఖం భూములను కాపాడాలి. తద్వారా లోతట్టు ప్రాంతాలకు నీరు రాకుండా చూడాలి. ముఖ్యంగా ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పరిధిలో ఉండే నిర్మాణాలను అక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలి.ఒకవేళ పేదలు శిఖం భూమిలో నిర్మాణాలు చేసుకున్నట్లయితే వారికి ప్రత్యేకంగా రెండు పడకల గదుల నిర్మాణం చేసి ఇచ్చిన తర్వాతనే కూల్చి వేతలు మొదలు పెట్టాలి. లేనిచో పేదలు ఇబ్బందులకు గురౌవుతారు.

ఏ. రాములు,
సీపీఐ(ఎం) కార్యదర్శి,
మహబూబ్‌నగర్

సమాజాన్ని కదిలించేదే అసలైన కవిత్వం

- ఆచార్య దార్ల వేంకటేశ్వర రావు

నవ తెలంగాణ -మహబూబ్‌నగర



సమాజాన్ని కదిలించేదే అసలైన కవిత్వమని, అలాంటి కవిత్వమే ఎప్పటికీ నిలుస్తుందని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్య దార్ల వేంకటేశ్వర రావు అన్నారు. ఆదివారం పాలమూరు సాహితి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ హైస్కూల్‌లోని కాళోజీహాల్‌లో జరిగిన పాలమూరు సాహితి అవార్డు - 23 ప్రదానోత్సవం, "హరితస్వప్నం" పుస్తకా విష్కరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా, పుస్తకా విష్కర్తగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పాలమూరు జిల్లా కవులకు నిలయమన్నారు. ఇక్కడి కవులు తెలుగు సాహిత్య రంగంలో విశేషకృషి చేశారన్నారు. అంతేకాదు ఆనాటి నిజాం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. కవి తనలో తాను సంఘర్షణ పడితేనే చక్కటి, చిక్కటి కవిత్వం ఆవిష్కరించబడుతుందన్నారు.లోకంలోని అనేక సంఘర్షణ లను కవి అనుభవంలోకి తీసుకుని కవిత్వం రాస్తాడన్నారు. కవి ఎప్పుడూ సమాజంలో నిలిచే కవిత్వం రాయాలన్నారు. గత పధ్నాలుగు సంవత్సరాలుగా పాలమూరు సాహితి కవితా సంపుటాలకు పురస్కారాలను అందజేయడం అభినందనీయమన్నారు. 2023 సంవత్సరానికి ప్రముఖ కవి డాక్టర్ బాణాల శ్రీనివాసరావు రచించిన "రాత్రి సింఫని" కవితాసంపుటికి అవార్డు రావడం దక్కడం కవికి దక్కిన గౌరవమన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ న్యాయవాది వల్లపురెడ్డి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పాలమూరు జిల్లాలో నిరంతరం సాహిత్య సేవజేస్తున్న పాలమూరు సాహితి సంస్థను కొనియాడారు.విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రముఖ విద్యావేత్త కె.లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ పాలమూరు సాహితి ప్రతి సంవత్సరం కవితాసంపుటాలకు జాతీయ స్థాయిలో పోటీలను నిర్వహించి అవార్డులను ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం పాలమూరు సాహితి అవార్డు పొందిన "రాత్రి సింఫని" కవితా సంపుటిపై బోల యాదయ్య చక్కటి సమీక్ష చేశారు. కాళోజీ అవార్డు గ్రహీత, ప్రముఖ కవి కోట్ల వేంకటేశ్వర రెడ్డి రచించిన "హరితస్వప్నం" పుస్తకాన్ని ప్రముఖ కవి ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్ సమీక్షించారు.అనంతరం పాలమూరు సాహితి అవార్డును "రాత్రి సింఫని" కవి డా. బాణాల శ్రీనివాసరావుకు అందజేశారు.ఈ పురస్కారం కింద శాలువా, మెమెంటోలతో పాటు ఐదువేల నూటపదహార్ల నగదు బహుమతిని అందజేశారు. అలాగే "హరితస్వప్నం" పుస్తకాన్ని ప్రముఖ న్యాయవాది బుర్రి వెంకట్రామారెడ్డికి కోట్ల వేంకటేశ్వర రెడ్డి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.ఎస్. డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కె.కృష్ణమూర్తి, పాలమూరు సాహితి అధ్యక్షులు, అవార్డు వ్యవస్థాపకులు డా.భీంపల్లి శ్రీకాంత్ తదితరులు మాట్లాడారు.

పేద టీచర్లకు డబుల్ బెడ్రూం ఇళ్లను ఇప్పించడానికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

నవతెలంగాణ- జడ్చర్ల



పేద టీచర్లకు డబుల్ బెడ్రూం ఇళ్లను ఇప్పించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ పాఠశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్చర్ల కేంద్రంలోనీ చంద్ర గార్డెన్లో ఆదివారం ఏర్పాటుచేసిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జడ్చర్ల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో పని చేస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి అవార్డు లు ప్రదానం చేశారు.సందర్భంగా అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ తన దృష్టిలో విద్య అనేది లాభాపేక్ష లేని రంగమని చెప్పారు. తాను విద్యాభివృద్ధి కార్యక్రమాలకే తొలి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలోని విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలన్నదే తన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రైవేటు టీచర్లకు చాలినంత వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.కోవిడ్ సమయంలో ప్రైవేట్ టీచర్లే అందరి కంటే ఎక్కువగా ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు. ఇలాంటి వారందరినీ దృష్టిలో ఉంచుకొని తమ ప్రభుత్వం కృత్రిమ మేధ సాయంతో పని చేసే రేషన్ కార్డు, హెల్త్ కార్డులను కూడా జారీ చేయబోతోందని తెలిపారు. టీచర్లు చూపిన బాటలోనే పిల్లలు తమ భవిష్యత్తును మల్చుకుంటారని అభిప్రాయపడ్డారు.అందుకే టీచర్లు పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.పెద్ద కార్పొరేట్ సూళ్లల్లో కూడా స్థానికులే టీచర్లుగా ఉంటారన్నారు. అక్కడ కూడా అవే పాఠాలు, అవే పరీక్షలు ఉంటాయని తల్లి దండ్రులు తెలుసుకోవాలన్నారు. కార్పొరేట్ హంగులు చూసి మోసపోయి ఫీజులను చెల్లించ డానికి ఆస్తులను అమ్ముకోవాలన్న ఆలోచనలకు స్వస్తి పలకాలని హితవు చెప్పారు. ఏ పాఠశాలలో బాగా పాఠాలు చెబుతారో తెలుసుకొని ఆ పాఠశాలలో తమ పిల్లలను చేర్చడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జడ్చర్లలో ఇళ్లు లేని నిరుపేదలు ఇంటి కోసం దరఖాస్తులు పెట్టుకుంటే వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇప్పించడానికి కృషి చేస్తానని అనిరుధ్ హామీ ఇచ్చారు. డబుల్ బెడ్రూం ఇంటి కోసం ఎవరికీ ఒక్క రుపాయికి కూడా ఇవ్వకూడదని స్పష్టం చేశారు.కార్యక్రమంలో అసోసి యేషన్ అధ్యక్షులు అయూబ్, కార్యదర్శి నరేష్, కోశా ధికారి గోవర్ధన్, కాంగ్రెస్ నాయకులు శివ కుమార్, అశోక్ యాదవ్, నిత్యానందం, వెంకటేశం, మినాజుద్దీన్, వెంకటయ్య, పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- నవాబ్‌పేట



మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో సెంచు వెంకటయ్య అనా రోగ్యంతో అకస్మాత్తుగా మరణించారు. కొండాపూర్ గ్రామ నాయకులు కొత్తగోల రాజు ఆ కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపా యలు అంత్యక్రియలకు ఆర్థిక సహా యం అందజేశారు. కార్యక్రమంలో వడ్డే శేఖర్, బల్సుల బాల్‌రాజ్ ,మాదాస్ కృష్ణయ్య, మాదాస్ బాలరాజు, కోసిగి కేశవులు, సెంచు చంద్రయ్య ,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చడమే జేకే ట్రస్ట్ సేవ

నవతెలంగాణ నవాబుపేట



నవాబుపేట మండల కేంద్రానికి సంతకు వచ్చే (అంగడి) ప్రజల కొరకు జేకే ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి నాలుగోవారం ఉచిత భోజనాలు విజయవంతంగాకొనసాగు తున్నాయి. ఈ సందర్భంగా జేకే ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి మాట్లాడుతూ తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో రకాల సేవలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జేకె ట్రస్ట్ డైరెక్టర్ సుధాకర్ చారి, కాంగ్రెస్ మాజీ మండల కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి పుట్టి ఆంజనేయులు, మండల సీనియర్ నాయకులు నిరంజన్, కాంగ్రెస్ నాయకులు కమ్మరి శ్రీకాంత్ జోగు చందు పాల్గొన్నారు.

అక్టోబర్ 2 - 5 వరకూ కేవీపీఎస్ ఆవిర్భావ వేడుకలు

- ఈనెల 8న జిల్లా సదస్సు



నవతెలంగాణ - మహబూబ్ నగర్

నిరంతరం కుల వివక్ష అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడుతున్న కేవీపీఎస్ ఆవిర్భావ వేడుకలు అక్టోబర్ 2 వ తేదీ నుండి 5 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిహిస్తున్నట్టు కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాణిక్యం రాజు ఎం కురుమయ్య తెలిపారు.ఆదివారం సీఐటీయూ కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సమావేశం మల్లెల మాణిక్యం రాజు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ,1998 అక్టోబర్ 2న కేవీపీఎస్ ఏర్పడిందన్నారు. కేవీపీఎస్ ఏర్పడి 26 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా అక్టోబర్ 2 నుంచి 5 వరకు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని 15 మండలాలు 75 గ్రామాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో నిర్వహించాలన్నారు. కుల వివక్షత అంటరానితనం కుల నిర్మూల కోసం ఏర్పడిన సంఘం,దళితుల సమస్యలపై అనేక పోరాటం నిర్వహించిందని గుర్తుచేశారు.ఇటీవల కాలంలో సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేశామన్నారు.అదేవిధంగా కులాంతర వివాహాలు చేసుకున్న వారికి పారితోషికం రెండు లక్షల 50 వేల నుంచి పది లక్షల వరకు పెంచాలని ఆందోళన కార్యక్రమాలు నిర్వహించా మన్నారు. తెలంగాణ వ్యాప్తంగా దళితులపై జరిగిన దాడులపై ఆందోళన పోరాటాలు నిర్వహిస్తూ బాధితులకు న్యాయం జరిగేంత వరకు వారి పక్షాన నిల పడుతుందన్నారు. చర్మకారుల సమస్యలపై ఈనెల 8న జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో టౌన్ కార్యదర్శి ఆది విష్ణు, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు, బాలరాజు, కంకర రాములు, నాగరాజు, పాల్గొన్నారు.

పురుషోత్తంకు ఘన సన్మానం

నవతెలంగాణ- నవాబ్‌పేట



గత వందరోజులుగా యోగా విద్యను అభ్యసించిన యోగా గురువు పురుషోత్తంకు మరికల్ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ప్రపంచ యోగా దినోత్సవమైన జూన్ నెల 21వ తేది నాటి నుండి వంద రోజులుగా ఉచితంగా ఇతరులకు పంచుతూ వారిని శారీరక, మానసిక రుగ్మతల నుండి విముక్తులను చేశారని తెలిపారు.ఈ శిక్షణతో మానసిక శారీరకంగా ఆరోగ్యంగా విముక్తి పోందామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇందిరాదేవి, ఉపాధ్యాయురాలు సరస్వతి, గోపాల్‌గౌడ్, పుర ప్రముఖులు చంద్రశేఖర్, ప్రేమ్‌సుధాకర్, నర్సింలు, వెంకటేశ్వరప్ప, కోట్ల రాజు పాల్గొన్నారు.

పనులు ప్రారంభించారు.. గాలికి వదిలేశారు.

- బాలానగర్ బస్టాండ్ కూడాలి వద్ద ప్లై ఓవర్ పనులు..
- ప్రయాణికుల ప్రాణాలు గాలిలో..

నవతెలంగాణ- బాలానగర్



బాలానగర్ మండల కేంద్రంలో తీయ రహదారిపై ప్రయాణికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఇటీవల ప్లై ఓవర్ ప్రారంభమవుతాయని రోడ్డును ఆక్రమించిన వ్యాపార సంస్థల దుకాణాలను తొలగించారు. సర్వీస్ రోడ్ లో ఏర్పాటు చేసిన చిరు వ్యాపారస్తుల దుకాణాలను తొలగించారు. పనులు ప్రారంభం కాకపోవటంతో మళ్లీ చిరు వ్యాపారస్తులు విధులు నడిపించుకోవడంతో ఇటీవల జాతీయ రహదారి ఇరుపక్కల గల డ్రైనేజీ కాల్వ మురుగునీరు రోడ్డుపైకి రావటంతో దుర్వాసన వెదజల్లడంతో గ్రామ కార్యదరి ్శజగన్ నాయక్ అన్నారు. త్వరలో ప్లైఓవర్ పనులు ప్రారంభించాలని వాహనదారులు కోరారు.

ధర్నాను విజయవంతం చేయండి

• సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టా ఆంజనేయులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట సోమవారం నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టా ఆంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పనిచేసే కార్మికులు, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలలో పనిచేసే కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, నాన్ పెర్మనెంట్ కార్మికులందరూ ఉదయం పదకొండు గంటల 30 నిమిషాల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకొని ధర్నా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు ఇతర ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులు కార్మికులు పరిశ్రమలు, రైస్ మిల్లులు ఆయిల్ మిల్లులు, ఇతర పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-పెబ్బేరు



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉమ్మడి జిల్లా సీనియర్ బాలుర హ్యాండ్ బాల్ జట్టును ఎంపిక చేసినట్లు హ్యాండ్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పి.శంకర్ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లా నుంచి 300 క్రీడాకారులు పాల్గొనగా 16 మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయగా అందులో పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామానికి చెందిన ఉమాశంకర్ ఎంపికైనట్లు ఆయన తెలిపారు. వచ్చే నెల 9,10,11 తేదీల్లో జరిగే అంతర్ జిల్లా సాయి పోటీల్లో ఈ జట్టు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

శిథిలావస్థలో మార్కెట్ భవనం

• పెచ్చులూడుతున్న పైకప్పు
• భయం భయంతో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది
• పట్టించుకోని పాలకులు, అధికారులు

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని క్షణం, క్షణం భయంతో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యాలయాన్ని 1979 అక్టోబర్ 31న అప్పట్టి ముఖ్యమంత్రి డా.చిన్నారెడ్డి, మార్కెటింగ్ శాఖ మంత్రి గంగారెడ్డి, అమరచింత నియోజకవర్గ ఎమ్మెల్యే వీరారెడ్డితో కలిసి ప్రారంభించారు.

ఈ మార్కెట్ యార్డ్ ప్రారంభంలో ఆత్మకూరు, అమరచింత పరిసరాల మండల ప్రాంతాల్లో ఎలాంటి నీటి పారుదల సౌకర్యం లేకపోవడంతో కేవలం బావుల దగ్గర పండించిన వరి, వర్షాధార పంటలైన కందులు, ఆముదాలను రైతులు మార్కెట్‌కు తెచ్చి విక్రయించే వారు. ఎక్కువ శాతం రైతులు తాము పండించిన ధాన్యాన్ని మదనాపురం మార్కెట్‌కు తరలించేవారు. ఆత్మకూరు మార్కెట్ కార్యాలయానికి అనుబంధంగా దేవరకద్ర కార్యాలయం ఉండేది. ఆ తర్వాత 1996లో ఈ ప్రాంతంలో జూరాల ప్రాజెక్టు ప్రారంభం కావడంతో సాగునీటి సౌకర్యం ఏర్పడడంతో ఈ ప్రాంత రైతులు అధికంగా వరి పంట సాగు చేస్తున్నారు. అప్పట్టినుంచి ఆత్మకూరు మార్కెట్ వరి ధాన్యంతో కళకళ లాడుతోంది. కొన్ని సందర్భాల్లో మార్కెట్‌కు వరి ధాన్యం అధికంగా వస్తే కాంట అయ్యేందుకు సమయం పట్టేది. దీంతో రైతులు రెండు మూడు రోజులు మార్కెట్ యార్డులోనే పడిగాపులు పడాల్సి వచ్చేది. అందుకు త్వరగా కొనాలని రైతులు వివిధ సందర్భాలలో ఆందోళన కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగింది.



ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయ భవనం



అప్పటి నుండి ఇప్పటివరకు ఖరీఫ్, రబీ పంటలు రైతులు వివిధ పంటలు వేసి కొని అమ్మకాల నిమిత్తం మార్కెట్లోకి తీసుకు వస్తున్నారు. అందుకు గాను మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కోసం 10 మంది వ్యాపారులు లైసెన్స్ పొంది క్రయ విక్రయాలు కొనసాగిస్తున్నారు. కాగా కార్యాలయ భవనం శిథిలా వస్థకు చేరడంతో అటు కార్యాలయ సిబ్బంది, వ్యాపారులతో పాటు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసి భారీ వర్షాలకు కార్యాలయ భవనంపై కప్పు పెచ్చులూడి పడుతుండడంతో సిబ్బంది భయం భయంతో విధులు నిర్వర్తిస్తున్నారు. దీంతో మార్కెట్ కార్యదర్శి వెంకటేశ్ మార్కెట్ యార్డు ఆవరణలో కొత్తగా నిర్మించిన ల్యాబ్ భవ నంలోకి ఫర్నిచర్ తరలించి సిబ్బంది విధులు నిర్వర్తిం చేలా ఏర్పాటు చేశారు. కానీ అక్కడ అన్ని సెక్షంనల్ల నిర్వహణ ఇబందిగా మారిందని సిబ్బంది వాపోతున్నారు.

ఇప్పట్టికైనా ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి మార్కెట్ కార్యాలయానికి నూతన భవనం నిర్మిచాలని ప్యాపారులు, రైతులు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం



శిథిలావస్థకు చేరిన మార్కెట్ కార్యాలయ భవనం గురించి ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఇటీవల పెచ్చులూడుతుండడంతో ల్యాబ్ భవనంలోకి మార్చాం.

– వెంకటేష్,
మార్కెట్ కార్యదర్శి

మరమ్మతులొద్దు



కార్యాలయ భవనం ఇదివరకు రెండుసార్లు మరమ్మతులు చేశారు. మరమ్మతులతో లాభం లేదు నిర్మించి ఎక్కువ కాలం కావడంతో కొత్త భవనం నిర్మించాలి.

–బీ.సీ. శ్రీనివాసులు, మహాలక్ష్మి ట్రేడర్స్

కొత్త భవనం నిర్మించాలి



మార్కెట్ కార్యాలయ భవనం వర్షం వస్తే నీరు కారుతుంది. ఇటీవల పెచ్చులూడాయి. కార్యాలయంలోకి రావాలంటేనే భయంగా ఉంది. కొత్త భవనం నిర్మించాలి.

–బి.ప్రకాష్,
వంశీ ట్రేడర్స్

వృద్ధులు, పెద్దలను గౌరవించాలి

• సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు శంకర్‌గౌడ్



వృద్ధులను సన్మానిస్తున్న శంకర్‌గౌడ్

నవతెలంగాణ- పెబ్బేరు

వృద్ధులు, పెద్దలను గౌరవించాలని సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామం దళిత వాడలో మాజీ ఎంపీటీసీ వెంకటయ్య నాయుడు సొంత డబ్బులతో నిర్మించిన రచ్చకట్ట ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వృద్ధుల వారోత్సవాల్లో భాగంగా దళిత వాడలోని వృద్ధులను ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ జీవితంలో కష్టపడి మనందరిని పెంచి పెద్ద చేసిన తల్లి దండ్రులను వృద్ధాప్యంలో వారిని బాగా చూసుకోవాల్సిన భాధ్యత మనపై ఉందన్నారు. పెద్దలను గౌరవించిన దేశమైనా సమాజమైనా ఉన్నతంగా ఉంటుందన్నారు. మన ఊరిలోని వృద్ధులను గౌరవిద్దాం, అవసరమైతే వారికి సేవ చేద్దామని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటయ్య నాయుడు, మాజీ సర్పంచ్ బజరయ్య, కురుమూర్తి, సుధాకర్, బోయ శ్రీను, బుచ్చన్న నాయుడు, కూర్మన్న, గోవిందు, స్వామి, విష్ణు, రంజిత్, నాగరాజు, బొమ్మాయి రామన్న, నాగన్న, డా.నారాయణ, రాములు, చినకుర్మన్న బీసన్న, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వచ్చేనెల 2 నుంచి స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు

నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలరాజు, ఉపాధ్యాయురాలు ఇందిరాదేవి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు అక్టోబర్ 2 నుంచి 4వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉంటాయన్నారు. హైదరాబాదుకు చెందిన జ్యోతిరావు పూలే సొసైటీ సభ్యులు తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. జ్యోతిరావు పూలే సొసైటీ వారు ఇదివరకు ఆన్‌లైన్ స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రస్తుతం ఆత్మకూరు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించే ఈ తరగతులు విద్యార్థులకు ఇంగ్లీష్ భయం పోగొట్టేందుకు ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో పాటు ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. తరగతలకు వచ్చే విద్యార్థులు మధ్యాహ్నం లంచ్ బాక్సులు తెచ్చుకోవాలని సూచించారు.

మాల మహానాడు గ్రామ కమిటీల ఎన్నిక



నూతన కమిటీ సభ్యులతో మాలమహానాడు జిల్లా నాయకులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి ఆధ్వర్యంలో ఆదివారం మాల మహానాడు గ్రామస్థాయిల నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పు కేవలం రాజకీయ తీర్పుగానే ఉందని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఇంతకు ముందులాగా ఉండాలని ఎస్సీలంతా ఐక్యతతో ఉండి ప్రభుత్వం ద్వారా మనకు రావలసిన పథకాలను, రాజ్యాధికారాన్ని దక్కించుకోవాలని ఆయన అన్నారు. అక్టోబర్ 27వ తేదీన నాగర్ కర్నూల్‌లో జరిగే మాల సింహగర్జనను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కమిటీల ద్వారా మాలల అందరినీ ఏకం చేసి సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమం కొనసాగిస్తామని ఆయన అన్నారు. చిట్యాల గ్రామ అధ్యక్షుడిగా చిన్నదాసు, ప్రధాన కార్యదర్శిగా బర్కం రమేష్, ఉపాధ్యక్షులుగా పెద్దదాసు, శాంతయ్య, కార్యదర్శులుగా శేఖర్, ఆంజనేయులు, రమేష్, వెంకటేష్, రణధీర్, సభ్యులుగా సురేష్, తిరుపతి, రాజు, మహేష్, రామచంద్ర, బలరాం, కడుకుంట్ల గ్రామ అధ్యక్షుడిగా జట్టి వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా దాసరి కురుమూర్తి, ఉపాధ్యక్షులుగా బిజ్జా శేఖర్, దాసరి సురేందర్, కార్యదర్శులుగా దాసరి వెంకటేష్, జెట్టి నరసింహ, జట్టి కురుమూర్తి, సభ్యులుగా మహేష్, బాలకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కర్నే త్యాగయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బిచ్చు సహదేవుడు, జిల్లా నాయకులు బి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఓటరు జాబితా

• ఎంపీడీవో సుజాత



ఓటరు జాబితా చూసుకుంటున్న ప్రజలు

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల ఓటర్ జాబితాలు ప్రదర్శనకు పెట్టి నట్లు మండల అభివృద్ధి అధికారి సుజాత ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి వార్డుల వారీగా జాబితా ఉంచామని ఓటర్లు జాబితాను సరి చూసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

పేదలకు వ్యతిరేకం.. ధనికులుకు అనుకూలం..

• సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్



మహాసభలో మాట్లాడుతున్న పుట్టా ఆంజనేయులు

ఈ ప్రభుత్వం పేదలకు వ్యతిరేకంగా ధనవంతులకు అనుకూల విధానాలను అనుసరిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు అన్నారు. ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ భగత్ సింగ్ నగర్ శాఖ మహాసభ నందిమల్ల రాములు అధ్యక్షతన నిర్వహించారు ఈ మహాసభలో శాఖ కార్యదర్శి ఎల్.బీసన్న మాట్లాడుతూ భగత్ సింగ్ నగర్, తిరుమల కాలనీ, శ్వేతా నగర్, గణేష్‌నగర్ తదితర ప్రాంతాల్లో ప్రజల సమస్యలపై పార్టీ మూడు సంవత్సరాలుగా చేసిన కార్యక్రమాలను సమీక్షించుకొని నూతన కర్తవ్యాలను తీసుకోవడం జరిగిందని, పెరిగినధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని, పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు, డబల్ బెడ్ రూం ఇండ్లు, పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తాసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాలని ఈ శాఖలో సమీక్ష జరిగిందని ఆయన తెలిపారు. మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదలకు వ్యతిరేకంగా ధనవంతులకు అనుకూలంగా విధానాలను అనుసరిస్తున్నదనే ఈ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. నేటికి బీజేపీ మతోన్మాద ప్రమాదం తగ్గలేదని, మతోన్మాద దాడులు పెచ్చురిలాయని అని ఆయన అన్నారు. నయా ఉదారవదా విధానాలు వేగంగా అనుసరిస్తూ ప్రజలకు వ్యతిరేకమైన విధానాలను కొనసాగిస్తున్నదని దీనికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. మతోన్మాద హింస పెరుగుతున్నదని ముస్లింలు, క్రైస్తవ మైనార్టీలు దళితులను టార్గెట్ చేసుకొని దాడులు చేస్తున్నారని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు భిన్నత్వంలో ఏకత్వంగా జీవిస్తున్న భారతదేశంలో హిందుత్వ పేరుతో మతోన్మాదాన్ని పెంచి పోషించి ఓట్లు దండుకునేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆయన విమర్శించారు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ శాఖ మహాసభలో నూతన భగత్ సింగ్ నగరశాఖ కార్యదర్శిగా ఎల్.బీసన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పరమేశ్వరచారి, పి.పెంటన్న, వాకిటి వెంకటయ్య, కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణతల్లి విగ్రహ ఏర్పాటుకు సహకరించాలి

• తెలంగాణ ఉద్యమకారుల వినతి

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో తెలంగాణతల్లి విగ్రహ ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలంగాణ ఉద్యమకారులు కోరారు. ఆదివారం ఆత్మకూరులో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో తెలంగాణ తల్లివిగ్రహం ఏర్పాటు చేయాలని చాలా కాలంగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం దాటిందన్నారు. పట్ట ణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుతో తెలం గాణ రాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమర వీరులకు నీరాజనాలు పలకాలని పార్టీలకతీతంగా విగ్రహం ఏర్పాటుకు ముందుకు సాగాలని పిలు పునిచ్చారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ ఉద్యమకారులు

ప్రతి ఒక్కరూ పట్టణ ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులను కలిసి తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు తమ వంతు సాయం చేయాలని కోరాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు హసీం, రాజ్‌కిరణ్, యూసు ఫ్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జీలే దిక్కు...

• కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రెగ్యూలర్ వైద్యాధికారి లేక రోగుల ఇక్కట్లు

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రెగ్యూలర్ వైద్యాధికారి లేక రోగులకు సరియైన వైద్యం అందడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆసుపత్రికి పట్టణ, మండల ప్రజలే కాకుండా సమీప మండలాలైన నర్వ , చిన్న చింతకుంట, మదనాపురం మండలాల ప్రజలు వైద్యం కోసం వస్తుంటారు. అయితే ఇటి ఆసుపత్రికి రెగ్యూలర్ సూపరింటెండెంట్ లేక పోవడంతో ఇన్చార్జీలతోనే నిర్వహణ కొనసాగుతోంది. 2012 నుండి ఇన్‌చార్జీ సూపరింటెండెంట్ కొనసాగుతున్నారు. అలాగే నిరంతరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాలు కొనసాగడం లేదు. దీంతో ఆసుపత్రి అభివృద్ధి, నిర్వహణ సక్రమంగా కొనసాగడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆస్పత్రిలో రోగులకు కావాల్సి మందులు అందుబాటులో ఉండడంలేవంటున్నారు.



ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాలు రెగ్యూలర్‌గా నిర్వహించడంతో పాటు రెగ్యూలర్ అధికారిని నియమించి ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పీఆర్‌టీయూ టీఎస్ మండల కమిటీ ఎంపిక

నవతెలంగాణ-పెబ్బేర్





పీఆర్‌టీయూ టీఎస్ పెబ్బేరు మండల కమిటీ ఏకగ్రీ వంగా ఎన్నికైంది. వనపర్తి జిల్లా ఎన్నికల ప్రతినిధి రామచంద్రుడు ఆధ్వర్యంలో పెబ్బేరు మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి జిల్లా అధ్యక్షుడు వరప్రసాద్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండల అధ్యక్షుడిగా దాసరి చిన్న రాములు, ప్రధాన కార్యదర్శిగా బొల్లరి దుర్గాప్రసాద్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు దాసరి చిన్నరాములు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, వారి శ్రేయస్సు కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థికి బీఎస్పీ నాయకుల సన్మానం



విద్యార్థి ఠాకూర్‌ను సన్మానిస్తున్న బీఎస్పీ నాయకులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం అంబేద్కర్ కాలనీకి చెందిన నరసింహ కుమారుడు ఠాకూర్ మణిపూర్ రాష్ట్రం ఇంపాల్‌లోని సైనిక్‌స్కూల్‌కు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు ఆదివారం విద్యార్థి ఠాకూర్‌ను అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భరత్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



మృతిడి భార్యకు నగదు అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

గోపాల్‌పేట్ మండలానికి చెందిన చెన్నగళ్ల మునిస్వామి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయాన్ని ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్యశీలారెడ్డి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా స్పందించిన ఎమ్మెల్యే అభయాస్తం ద్వారా బాధిత కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. స్థానిక నాయకులు ఆదివారం బాధిత కుటుం సభ్యులను పరామర్శించి ఎమ్మెల్యే ప్రకటించిన రూ. 5వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షుడు నాగశేషి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకి వెంకటేష్, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్, కేతపల్లి వెంకటయ్య మాజీ ఎంపీటీసీ మేస్త్రి బాలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
సోమవారం | సెప్టెంబర్ 30, 2024 | www.navatelangana.com

విద్యతోనే విద్యార్థులకు భవిష్యత్తు

- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి
- పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేస్తా
- రాణి ఇందిరా దేవి పాఠశాల మరమ్మత్తు పనులను పరిశీలన



నవతెలంగాణ-కొల్లాపూర్

విద్యాతోనే విద్యార్థులకు భవిష్యత్తు ముడిపడి ఉంటుందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని రాణి ఇందిరా దేవి పాఠశాలలో జరుగుతున్న మరమ్మత్తు పనులను మంత్రి పరిశీలించారు. పాఠశాలను, నూతన పాఠశాలగా మరమ్మత్తు పనులు చేయడానికి నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పాఠశాల అభివృద్ధి కొరకు ఎన్ని నిధులైన ఖర్చు చేస్తానని, విద్యాతోనే విద్యార్థుల భవిష్యత్తు ముడిపడి ఉందన్నారు. పట్టణ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అభ్యసించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

కూలీ డబ్బులు పెంచేలా చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-వంగూరు

మండలంలోని జాజాల గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని వ్యవసాయ కార్మికుల దినసరి కూలీ గత సంవత్సరం రూ.300 ఉన్నది. కూలీలకు నిత్యవసర సరుకుల ధరలు పెరిగినందున ఈ సంవత్సరం పత్తిచేను ఏరడానికి రోజుకి రూ.400, పల్లి వేయటానికి రూ.500 ఇవ్వాలని నిర్ణయించారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు భోగరాజు జంగయ్య, సీఐటీయూ మండల నాయకులు జిలకర పరశురాములు, రైతు సంఘం జిల్లా నాయకులు లక్ష్మయ్య, గ్రామ పెద్దలు, రైతులు కిష్టారెడ్డి, కొండల్ రెడ్డి, రాజు రెడ్డి, దినేష్ రెడ్డి, స్వరూప్ రెడ్డి, బాలస్వామి గౌడ్, గోవర్ధన్ రెడ్డి, భోగరాజు సాయిలు, జిలకర ఆంజనేయులు, పులిజాల వెంకటయ్య, గ్రామ వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపికలు..

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపికలు ఆదివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వాములు ఆధ్వర్యంలో ఈ ఎంపికలు జరిగాయి. అక్టోబర్ 7, 8 తేదీలలో హన్మకొండలో జరిగే తెలంగాణ రాష్ట్ర జూనియర్ అట్లాటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో జిల్లా నుంచి క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ అండర్ 14, 16, 18, 20 సంవత్సరాల వయసు గల క్రీడాకారులు ఈ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికలకు ఉమ్మడి జిల్లా నుంచి దాదాపు 200 మంది క్రీడాకారులు హాజరయ్యారని వివరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అక్టోబర్ 2న పి.సుదర్శన్ రావు స్మృతి సంచిక ఆవిష్కరణ

నవతెలంగాణ-కందనూలు

స్వాతంత్ర్య సమరయోధులు పెంటమరాజు సుదర్శన్ రావు స్మృతి సంచిక 'మన గాంధీ' అక్టోబర్ 2న జిల్లా కేంద్రం తిరుమల ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10గంటలకు ఆవిష్కరిస్తున్నట్లు నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి పి.వహీద్ ఖాన్‌లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులుగా, జాతీయోన్నత పాఠశాల కార్యదర్శిగా మార్కెట్ కమిటి మొదటి చైర్మన్‌గా శ్రీపురం గ్రామ సర్పంచ్‌గా వివిధ సేవలందించి అనేక సామాజిక సంఘసంస్కరణలకు ఉద్యమించిన సుదర్శన్ రావు జీవిత చరిత్రను ఒక పుస్తకంగా తీసుకొచ్చామని తెలిపారు. సినీ రచయిత పరిశోధకులు హెచ్.రమేష్ బాబు సంపాదకత్వంలో వచ్చిన 'మన గాంధీ' పెంటమరాజు సుదర్శన్ రావు స్మృతి సంచిక ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, కలెక్టర్ బదావత్ సంతోష్, స్థానిక పార్లమెంట్ సభ్యులు మల్లురవి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కవులు, కళాకారులు, బంధుమిత్రులు, విద్యార్థులు అందరూ హాజరై విజయవంతం చేయగలరని కోరారు.

ఆవోపా జిల్లా అధ్యక్షుడిగా లగిశెట్టి కోదండ రాములు



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా ఆవోపా జిల్లా అధ్యక్షునిగా 2025-26కు డాక్టర్ లగిశెట్టి కోదండ రాములును మహబూబ్‌నగర్ జిల్లా వాసవి వసతి గృహంలో ఎన్నికల అధికారులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోల శ్రీధర్, ఉపాధ్యక్షులు కలకొండ సూర్యనారాయణ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆవోపా రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కో-ఆర్డినేటర్ కండె కుమార స్వామి, జోన్ చైర్మన్ బొడ్డు పాండు, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కందికొండ శ్రీనివాసులు, నాగర్‌కర్నూల్ ఆవోపా పూర్వ అధ్యక్షులు రవికుమార్, రాజయ్య, సురేందర్, బాలరాజు, వెంకట్రాజు, రాధాకృష్ణ, ఫణి కుమార్, రాఘవేందర్, ఉపాధ్యక్షులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి దేవేందర్‌ను ఆర్థిక కార్యదర్శిగా ఎస్.శివకుమార్ అచ్చంపేట ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లాలోని ఆవోపా యూనిట్లను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.

లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తి రిమాండ్

నవతెలంగాణ - బల్మూరు

నాలుగో తరగతి చదువుతున్న బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి ఆదివారం రిమాండ్‌కు తరలించినట్లు బల్మూరు ఎస్సై గురుస్వామి తెలిపారు. ఇందుకు సంబంధించి ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. బల్మూరు మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి ఈనెల 25న నాలుగో తరగతి చదువుతున్న బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు బాధిత బాలిక అమ్మమ్మ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు మేరకు విచారించి నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ తెలిపారు. బాలికను బైక్‌పై మాయ మాటలు చెప్పి తీసుకెళ్లినట్లు అక్కడికి వెళ్లి బాలికపై లైంగిక దాడి చేయగా అమ్మాయి అరవడంతో చుట్టుపక్కల వారు చూడడంతో అమ్మాయిని అక్కడే వదిలేసి పరారైనట్లు తెలిపారు. బాలిక అమ్మమ్మ విషయం తెలుసుకొని ఏం జరిగిందని విచారించి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నిందితుడు గతంలో కూడా దొంగతనం కేసులలో, ఇతర కేసులలో ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఎస్ఐ తెలిపారు. బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని సోషల్ మీడియా, వాట్సప్ గ్రూపులలో పలువురు కోరుతున్నారు. మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే నిందితునికి కఠినమైన శిక్షనే సరిపోతుందని అభిప్రాయపడుతున్నారు.

స్నేహ బంధం అపురూపమైనది

- అలరించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-తెలకపల్లి

అన్ని బంధాల కన్నా స్నేహబంధం అపురూపమైనది స్థిరమైనదని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 1990-91 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం మండల కేంద్రంలోని ఇరువేంటి చెన్నయ్య, విజయలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ స్నేహబంధం ఎంతో విలువైందన్నారు. ఆనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. 33 సంవత్సరాలుగా ఎక్కడెక్కడో స్థిరపడ్డ స్నేహితులు ఒక్కసారిగా కలుసుకోవడంతో యోగక్షేమాలు తెలుసుకొని ఆనందంతో ఉప్పొంగిపోయారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎం.నరహరి, నరేందర్, మోహనాచారి, వేణుగోపాల్ రెడ్డి, రాములు, రామచందర్, అనిత, నాగరాణి, జ్యోతి, నివేదిత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న వీధి కుక్కల దాడులు

- మూగ జీవాలను టార్గెట్ చేసి చంపుతున్నాయి
- ప్రతిరోజు ఏదో ఒకచోట సంఘటన
- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-కల్వకుర్తి

వీధి కుక్కల ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. రాత్రి వేళలో మూగజీవాలను టార్గెట్ చేసి వాటి మీద కుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి చంపుతున్నాయి. ఇలాంటి సంఘటనలు కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రతిరోజు ఏదో ఒకచోట జరుగుతున్నాయి. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామ సమీపంలో వ్యవసాయ పొలంలో శనివారం రాత్రి వీధి కుక్కలు మూగజీవాలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. గ్రామానికి చెందిన బీరయ అనే రైతు వ్యవసాయ పొలంలో ఆవు దూడలను కట్టేశాడు. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత దాదాపు 10 వీధి కుక్కలు లేగ దూడలపై దాడి చేశాయి ఈ దాడిలో ఓ దూడ తీవ్రంగా గాయపడింది. దూడకు సంబంధించిన రెండు చెవులను పూర్తిగా కొరికివేశాయి. దీంతో దూడ ప్రాణాపాయంతో కొట్టుమిట్టాడుతుంది. గతంలో మేకలు, గొర్రెల దొడ్డి పై కుక్కలు దాడి చేసి మూగజీవాలను చంపివేసిన సంఘటనలు అనేకం జరిగాయి. రోజురోజుకు కుక్కల బెడద అధికమవుతుండడంతో రైతులు ఆందోళన చెపుతున్నారు. వ్యవసాయ పొలంలో మూగజవాలను కట్టేయాలంటేనే ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి రక్షించాలని రైతులు కోరుతున్నారు.

కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి ఒంగూరు రాములు

నవతెలంగాణ-కందనూలు

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసేంతవరకు వారికి అండగా సీఐటీయూ పోరాటాలు చేస్తుందని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి ఒంగూరు రాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒప్పంద పొరుగు సేవల పేరుతో ఉద్యోగులను నియమించుకొని వారితో వెట్టిచాకిరి చేయిస్తూ శ్రమ దోపిడికి పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు సరైంది కాదని విమర్శించారు. అత్యున్నత న్యాయస్థానం సైతం సమాన పనికి సమాన వేతనాన్ని ఇవ్వాల్సిందేనని అనేక సందర్భాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇచ్చిన పాటించకుండా ప్రభుత్వాలు ఉద్యోగులను మోసం చేస్తున్నాయన్నారు. కేవలం ప్రభుత్వాల చిత్తశుద్ధి లోపంతో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో వెట్టిచాకిరీ చేస్తూ దుర్భర జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను అమలు చేయాలని ఎన్ని ఆందోళనలు చేసినా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, గ్రాట్యూటి అపాయింట్‌మెంట్ లెటర్స్ ఇవ్వకుండా గుర్తింపు కార్డులు ప్లేసులో అందజేయకుండా వారిని దోచు కుంటున్నాయన్నారు. పనిచేస్తున్న సందర్భంగా మహిళా ఉద్యోగులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని ప్రభుత్వ విభాగాలలో నెలల తరబడి కార్మికులకు వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఇలా చేస్తే ఉద్యోగులు కార్మికులు తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే అన్ని విభాగాలలో ఉన్న ఒప్పంద పొరుగు సేవల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారిని రెగ్యులరైజ్ చేసేంతవరకు సీఐటీయూ వారికి అండగా నిలబడి పోరాటాలు చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు వర్ధం పర్వతాలు, ఈశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, మల్లేష్, దశరథం, జిల్లా కోశాధికారి కొంపల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.



ఉత్తంకుమార్‌రెడ్డికి ఎమ్మెల్యే కసిరెడ్డి పరామర్శ



నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వారి స్వగృహానికి వెళ్లి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని పరామర్శించారు. అనంతరం పురుషోత్తం రెడ్డి భౌతిక ఖాయంపై పుష్ప గుచ్ఛముంచి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

ప్రమాద భరితంగా విద్యుత్ స్తంభం



నవతెలంగాణ-వంగూరు

మండలంలోని జాజాల గ్రామంలో బీసీ కాలనీలో కాసిం గౌడ్ ఇంటి సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభం విరిగిపోయి ప్రమాద భరితంగా ఉన్నదని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు నెలల నుండి ప్రమాదానికి గురై ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని లైన్‌మెన్ దేవేందర్‌కు మొరపెట్టుకున్న పెడచెవిన పెట్టి నిర్లక్ష్యం వహిస్తున్నారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. లైన్‌మెన్ పట్టించుకోవడం లేదని విద్యుత్ ఏఈ వాట్సప్‌కు కూడా ఈ ఫోటోలను పంపించామన్నారు. అయిన కూడా ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వాన గాలికి ఎప్పుడు కూలి ఎవరి మీద పడుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నదని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

ఏఓ నాగార్జున రెడ్డికి ఘనం సన్మానం



మాజీ ఎంపీపీ నారాయణ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, పీహెచ్‌సీ డాక్టర్ శివశంకర్, రైతు సంఘం అధ్యకులు ధర్మారెడ్డి, లింగాల తాజా మాజీ సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, మొగిలి మల్లేష్ యాదవ్, రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్స్ బాలరాజు, బొజ్జి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కిషన్ నాయక్, నూకల శంకర్ బాబు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-అచ్చంపేట

బదిలీపై వెళ్తున్న మండల వ్యవసాయ అధికారి (ఏఓ) నాగార్జున రెడ్డిని మండల రైతులు, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లంగుండ్ల రాజు ఘనంగా సన్మానించారు. ఆదివారం లింగాల మండల కేంద్రంలోని రైతు వేదికలో బదిలీపై వెళ్తున్న వ్యవసాయ అధికారికి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ నా సేవలు గుర్తించిన లింగాల మండల ప్రజలకూ, నాయకులకు ప్రతి ఒకరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉల్లకొండ రాజు మట్లాడుతూ సుదీర్ఘ కాలం 2012 నుంచి నేటి వరకు 12ఏళ్ల మండలంలో వ్యవసాయ అధికారిగా బాధ్యతలూ నిర్వహించడం చాలా సంతోషమన్నారు. వ్యవసాయ విధానం ఎప్పటికప్పుడు రైతులకు అవగాహన కల్పించాడన్నారు. రైతులకు అందుబాటులో ఉండి సలహాలూ, సూచనలూ ఇస్తూ మంచి గౌరారం తెచ్చుకున్నారన్నారు. వ్యవసాయ అధికారిగా ఉంటూ ఎన్నికల సమయంలో అదనపు బాధ్యతలూ చేస్తూ జిల్లా అధికారులకు ఆదర్శ వ్యవసాయ అధికారిగా గుర్తింపు పొందారన్నారు. మండలంలో నకిలీ విత్తనాలు విక్రయించకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు చేసేవారన్నారు. ఎస్ఐ జగన్ మోహన్ మాట్లాడుతూ మండలంలో మంచి పేరు తెచ్చుకున్న నాగర్జున రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ హన్మంతు రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొండల్ రావు,

మైసమ్మ జాతరకు పెరిగిన భక్తుల రద్ది



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

కోరిన కోరికలు తీర్చి కొంగు బంగారంగా పిలువబడే నాయనోనిపల్లి మైస మ్మ దేవతను ఆదివారం కొల్లాపూర్, అచ్చంపేట, వనపర్తి, గద్వాల, మహబూబ్‌నగర్, షాద్‌నగర్, హైదరాబాద్ పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్య లో వచ్చి మైసమ్మ దేవతలను దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. ప్రతి ఆదివారం జరిగే మైసమ్మ జాతరకు ఈ ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది. దర్శనం టికెట్‌తో సహా హుండీ ఆదాయం ఒక లక్ష 30 వేలు రూపాయలు వచ్చినట్లు మైసమ్మ దేవత ట్రస్ట్ చైర్మన్ బుడుగు శ్రీనివాసులు, ఆలయ ఈవో రామేశ్వర శర్మ తెలిపారు.

జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలను కేటాయించాలి

- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలూరి శ్రీను
- కార్పొరేట్ ఆస్పత్రిలో చెల్లుబాటయ్యేలా హెల్త్ కార్డులివ్వాలి

నవతెలంగాణ-కందనూలు

జిల్లాలోని అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలో వివిధ మండలాలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలను కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలూరి శ్రీను డిమాండ్ చేశారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (IFWJ) జాతీయ మహాసభలు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మథర పట్టణంలో జరుగుతున్న జాతీయ సమావేశాలలో పాల్గొని జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను జాతీయ అధ్యక్షులు త్రివిక్రమ్ రావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆదివారం నవతెలంగాణతో మాట్లాడారు. గత 20, 30ఏళ్లుగా జర్నలిస్టు వృత్తిలో ఉంటూ జీవితాలను సమాజం కోసం అంకితం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు. కానీ జర్నలిస్ట్‌లకు సొంత ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. కిరాయి ఇండ్లలో ఉంటూ అద్దె చెల్లించలేక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్ట్‌లకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తామంటూ గత ప్రభుత్వం హామీ ఇచ్చింది. 10ఏళ్ల అధికారంలో ఉన్నప్పటికీ జర్నలిస్టుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల జీవన స్థితిగతులను అర్థం చేసుకొని వెంటనే స్పందించి జర్నలిస్ట్‌లకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలలో, అనారోగ్యం బారిన పడి చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు మీడియా అకాడమీ నుంచి పది లక్షల ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ ఆస్పత్రిలో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట ఎమ్మెల్యేలు నియోజకవర్గం కేంద్రంలో ఇళ్లస్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు స్పందించకపోతే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రాలలో రిలే దీక్షలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు దుమార్ల భాస్కర్, సీనియర్ జర్నలిస్ట్ బాలకృష్ణ, లక్ష్మణ్‌రాజ్ యాదవ్ పాల్గొన్నారు.



యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

తిమ్మాజిపేట : మండల కేంద్రంలో గోపాలకృష్ణ యాదవ సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కటికెల వెంకటయ్య , ఉపాధ్యక్షులుగా కేశమోని నడిపి వెంకటయ్య ప్రధాన కార్యదర్శిగా రాగుల శివ, కోశాధికారిగా మేకల శేఖర్, కమిటీ సభ్యులుగా బత్తుల మల్లయ్య, కేశముని వెంకటయ్య, మేకల తిరుమలేష్, కటికల చిన్న వెంకటయ్య, రాగుల బంగారి, వట్టేల దశరథం, మేకల నాగరాజు మరి కొందరిని ఎన్నుకున్నారు.

దేవీ నవరాత్రుల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

కందనూలు : జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించే 54వ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని ఉత్సవ కమిటీ అధ్యక్షులు బిల్లా కంటి హరిబాబు కోరారు. ఆదివారం ఆహ్వాన పత్రికను ఆలయంలో పూజ చేసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఆకుతోట మధుమోహన్, సూరంపల్లి రాధాకృష్ణ, కొట్ర బలరాముడు, డి.వి.నారాయణ, పూరి శరత్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై టీపీసీసీకి ఫిర్యాదు చేస్తాం

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి

నవ తెలంగాణ -కల్వకుర్తి

కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను కించపరిచే విధంగా మాట్లాడిన పట్టభద్రుల ఎమ్మెల్సీ నవీన్ కుమార్(తీన్మార్ మల్లన్న)పై టీపీసీసీకి ఫిర్యాదు చేస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం నాడు మీడియా సమావేశంలో మాట్లాడారు. తీన్మార్ మల్లన్న అనేక పార్టీలు మారి చివరకు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినప్పటికీ పార్టీ అధిష్టానం పెద్ద మనసుతో ఆయనకు ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చి ఎంతో కష్టపడి గెలిపించిన విషయం మర్చిపోయారన్నారు. రాజకీయ పార్టీ మ్యానువల్ తెలవకపోతే తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఒక ప్రాంతం నాయకుడు మరో ప్రాంతానికి వస్తే అక్కడ ఉన్న నాయకుల అనుమతి తప్పనిసరి తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని చులకన చేసి మాట్లాడడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టం ఫలితంగానే తెలంగాణ రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చిందని ఎవరి దయాదాక్షాన్యాల మీద అధికారంలోకి రాలేదని గుర్తు చేశారు. తీన్మార్ మల్లన్న ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు చంద్రకాంత్ రెడ్డి, గణేష్, రాహుల్ తదితరులు ఉన్నారు.



పురుషోత్తంరెడ్డి పార్థివ దేహానికినివాళి



నవతెలంగాణ-మక్తల్

తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంత్రి నివాసానికి చేరుకొని పురుషోత్తం రెడ్డి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పిం చారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వాల్మీకి జిల్లా అధ్యక్షునిగా.. బోయ ఆంజనేయులు



నవతెలంగాణ-ధరూరు

మండల పరిధిలోని చిన్నపాడు గ్రామానికి చెందిన బోయ ఆంజనేయులును గద్వాల వాల్మీకి భవనంలో వాల్మీకి అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఆంజనేయులు చేసిన ఉద్యమ స్ఫూర్తి, వాల్మీకుల కోసం అనేకసార్లు తాను చేసిన సేవ, ముందర నుంచి నడిపే నాయకత్వ లక్షణం, వాల్మీకి ఎస్టీ సాధనలో కీలకపాత్ర పోషిస్తూ.. అందర్నీ సమయస్ఫూర్తితో కలుపుకుపోయే మనస్తత్వం అన్ని కలగలిసిన నాయకుడు కావడంతో వాల్మీకి పెద్దలు అందరు కలిసికట్టుగా వాల్మీకి జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నారు.



తాగు నీరందించేందుకు కృషి : ఎమ్మెల్యే

నవతెలంగాణ - మక్తల్

త్వరగా సంగంబండ ప్రాజెక్టు నుంచి దాదాపుగా రూ.430 కోట్ల అంచనాతో తాగునీటి శాశ్వత పరి ష్కారం కొరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం మక్తల్ ప్రాంతంలో తాగునీటి సమస్య గత 15 రోజుల నుంచి అసౌకర్యానికి గురైన సందర్భాన్ని పురస్కరించుకొని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తాగునీటి సరఫరా వివిధ అంశాలపై మాట్లాడారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నా యకులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి ,చంద్రకాంత్ గౌడ్, కట్ట సురేష్ కుమార్ గుప్తా, బి.గణేష్ కుమార్, గొల్లపల్లి నారాయణ, ఆనంద్ గౌడ్, సాయి ఫైనాన్స్ శీను , కే. నాగేందర్, వల్లంపల్లి లక్ష్మణ్ , కావలి తాయప్ప, మహమ్మద్ నూరుద్దీన్, మందుల నరేందర్ ,అబ్దుల్ రెహమాన్, ఫయాజ్, శంషొద్దీన్, గుడెబల్లూర్ నాగరాజ్ ,సాదిక్, వాకిటి శ్యామ్, అఫ్రోజ్, పూజ శివ, సురేష్ కుమార్, కల్లూరి గోవర్ధన్, మిస్కిన్ నాగరాజ్, అశోక్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జూరాలలో నాలుగు గేట్లు ఎత్తివేత

నవ తెలంగాణ - ధరూరు



జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండల పరిధిలోని ప్రియ దర్శిని జూరాల ప్రాజెక్టులో ఆదివారం అధికారుల సమాచారం మేరకు ఎగువ ప్రాంతమైన ఆలమట్టి , నారాయ ణపూర్ డ్యామ్ నుంచి వరద నీరు కొనసా గుతుంది. ఎగువ ప్రాంతం నుంచి 72,000 క్యూసెక్కుల నీరు జూరాలకు వచ్చి చేరుతోంది. జూరాలలో 318 .516 నీటిమట్టం ఉండగా జూరాలలో 4 గేట్లు ఎత్తి శ్రీశైలం జలాశయంలోనికి 28 వేల 884 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. జల విద్యుత్ కేంద్రం ద్వారా 5 యూనిటీలలో 38వేల 251 క్యూసెకల నీటిని జల విద్యుత్ కేంద్రం ద్వారా వదులుతున్నారు, జూరాల నుంచి ఎడమ కాలువకు 920 , కుడి కాలువకు 500, బీమా లెఫ్ట్ వన్ 750 క్యూసెక్కుల నీటిని కాలువల ద్వారా వదులుతున్నారు . జూరాల నుంచి మొత్తం మీద దిగువ ప్రాంతానికి 68. వేల 647 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఏఎస్ఐ ఆంజనేయులు



నారాయణపేట :

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎఎస్ఐ ఆంజనేయులు సూచించారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. ఏఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆదివారం నారాయణపేట పట్టణంలోని సుభాష్ రోడ్డులో గల హనుమాన్ ఆలయం వద్ద పోలీ సులు సైబర్ నేరాలు, మత కలహాల గొడవలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలు, బాల్యవివాహాలు, వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల కార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఉపయోగం తదితర సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ ఆంజనే యులు మాట్లాడుతూ.. ప్రజలు సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని లాటరీ తగిలిందని, తక్కువడ్డీకి లోన్ ఇస్తామని, గిఫ్ట్ ప్యాక్‌లు వచ్చినాయని, తక్కువ రేట్‌కి వాహనాలు దొరుకుతాయని, ఎవరైనా పై అధికారి వాట్సాప్ డీపీ పెట్టుకుని వాట్సాప్ లో మెసేజ్ చేసి డబ్బులు పంపమని అడిగితే పంపరాదని, మొబైల్ ఫోన్లో బ్లూ లింక్స్ ఓపెన్ చేయరాదని, ఎవరైనా ఓటీపీలు అడిగితే చెప్పరాదని, మోసపూరిత ఆశలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మంతు, హెచ్జి శ్రీనువాసులు, యువకులు, పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపరాదు

- ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు



నవతెలంగాణ - నారాయణపేట

వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు సూచించారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. నారాయణపేట జిల్లా కేంద్రం లోని సత్యనారాయణ చౌరస్తాలో ఆదివారం ట్రాఫిక్ పోలీసులు వాహన దారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్‌కానిస్టేబుల మాట్లా డుతూ వాహన దారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూ చిం చారు. మెయిన్ రోడ్డు పై వాహనాలను పార్కు చేయరాదన్నారు.టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదని, ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలన్నారు. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫో న్ మాట్లాడరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహక రించా లని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు సంతోష్, నరేష్, వాహన దారులు, యువకులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు ..
రూ. 12 వేలు చెల్లించాలి : ఏఐపీకేఎంఎస్

నవ తెలంగాణ - నారాయణపేట



వ్యవసాయ కూలీలకు భూమిలేని నిరుపేదలకు జీవన భృతి రూ.12 వేలు ఇస్తామన్న హామీ అమలు చేయాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సలీమ్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వ ర్యంలో జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి జిల్లా అధ్యక్షులు సలీమ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయంలో శ్రమించే వ్యవసాయ కూలీలకు సమగ్రమైన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. జీవన భద్రతకై ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి ఇన్సూరెన్స్ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చ డంలో విఫలమైందన్నారు. పేదలకు ఇళ్లస్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ ముగుస్తున్న ఇప్పటివరకు రైతు భరోసా అందివ్వ లేదన్నారు. ఆసరా పింఛన్లు రూ.4 వేలకు పెంచి తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపా ధి హామీలో పని చేసిన కూలీలకు పెండి ంగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని, పేదలకు రేషన్ కార్డులను ఇవ్వా లని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద లకు కూలి పోయిన ఇండ్లకు, పంట లకు నష్టపరిహారం తక్షణమే అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు, ఎల్కోటి చెన్నప్ప, సహాయ ద ర్శులు హాజీ మలంగ్, కనకరా యుడు, అంబటి నరసింహులు, వై.రాజు, కార్యవర్గసభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్పొరేషన్‌కు చైర్మన్‌ను నియమించాలి

నవ తెలంగాణ - ఊట్కూర్

కల్లుగీత కార్పొరేషన్‌కు చైర్మన్‌ను వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించాలని తెలం గాణ గౌడ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని బిజ్వార్ గ్రామంలో ఏర్పా టు చేసిన గౌడ సంఘం సమావేశంలో మహేష్ గౌడ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు సేఫ్టీ మోకులు (కాటమయ్య రక్షణ కవచాలు)పంపిణీ చేయడం హర్షణీయమని, ప్రతి గీతకార్మికుడికి అందించాలన్నారు. తాటి,ఈత వనాలను పెంచడానికి ప్రభుత్వం భూమిని కేటాయించి ప్రోత్సహించాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో నీరా స్టాల్స్‌ను ఏర్పాటు చేసి గౌడ జాతి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో గౌడ నాయకులు నారాయణగౌడ్, వెంకప్పగౌడ్, రవి గౌడ్, సురేందర్ గౌడ్, నరసింహగౌడ్ పాల్గొన్నారు.



జాతీయస్థాయి కరాటే పోటీల్లో..
సత్తా చాటిన మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ విద్యార్థులు

నవ తెలంగాణ - నారాయణపేట



జాతీయస్థాయి కరాటే పోటీలలో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ విద్యా ర్థులు సత్తా చాటారు. బంజారా హిల్స్ రాయల్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం భరత్ ఫోటో కరాటే ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చీఫ్ ఆర్గనైజర్ మహమ్మద్ ఖాజావుద్దీన్ నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే కుంగ్ ఫూ ఛాంపియన్షిప్ పోటీలలో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీలో ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ సీనియర్ కరాటే మాస్టర్ అశోక్‌తో శిక్షణ పొందుతున్న రాజేశ్వరి బాలికల కటాస్ విభాగంలో బంగారు పతకం , అభిలాష్ బాలుర కటాస్ విభాగంలో బంగారు ప తకం సాధించినట్లు కోచ్ అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో సత్తా చాటి పథకాలు సాధిం చిన విద్యార్థులను అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్, చీఫ్ ఆర్గనైజర్ కజావుద్దీన్, రవికుమార్, విక్రమ్, శ్రీరాములు, సాయి యాదవ్, నాగరాజు తదితరులకు పతకాలు, సర్టిఫికెట్స్ అందజేసి అభినందించారు.

ఏచూరి స్ఫూర్తితో ..
సామ్యవాద స్థాపనకు పోరాటాలు చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. వెంకట్రాములు





నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

సీపీఐ(ఎం) అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి స్ఫూర్తితో భారతదేశంలో సామ్యవాద సమాజ స్థాపనకు నిరంతరం పోరాటాలు చేయాల్సిన అవ సరం ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. వెంక ట్రాములు అన్నారు. ఆదివారం స్థానిక పీజేపీ క్యాంపులోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఏచూరి సంస్మ రణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసం గిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుంచి దేశంలో పెరుగుతున్న అసమానతలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన యో ధు డని, ఆర్థిక సామాజిక అసమానతలు ఉన్నంతకాలం స మూల మార్పులు తీసుకురావడం అసాధ్యమని భావించే వారని అన్నారు. పెరిగిపోతున్న సంపద కేంద్రీకరణ వల్ల సమాజంలో విభజన రేఖలు పెరిగి దేశం అంతరంగిక సమస్య ఎదుర్కోవాల్సి వస్తుందని, కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా ఆర్థిక సామాజిక అసమా నతల నిర్మూలన కోసం కృషి చేయాల్సిందిగా వారిపై ఒత్తిడీ తెచ్చేవారన్నారు . రాజ్యాం గంలో పేర్కొన్న ఆదేశిక సూత్రా లను అమలుపరచకుండా అసమానతల రూపకల్పన ఎలా సాధ్యమని నిరంతరం పాల కులను నిలదీసేవారని అన్నారు .మతోన్మాద వ్యతిరేక ఆర్థిక కేంద్రీకరణ విధానా లకు వ్యతి రేకంగా రెండింటిని మేళ వించి పోరాటాలు చేశారని అన్నారు. దేశం ఎదుర్కొంటున్న సంక్షోభాల దృష్టి మరల్చేం దుకు ప్రగతి నిరోధక శక్తులు కులం మతం ప్రాంతం భాష జాతుల పేరుతో సమాజాన్ని విభజించి విద్వేష రాజకీ యాలు సృష్టించాలని ప్రయత్నిం చిన ప్రతిసారి వాటిని శాస్త్రీయ పద్ధతుల్లో తిప్పికొట్టారని అన్నారు. చట్టబద్ధ రా జ్యాంగ బద్ధ సంస్థల నిర్వీర్యానికి వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణకు అండగా చివరి శ్వాస వరకు ఉద్యమించిన మహోన్నతుడని కొనియాడారు మార్క్సిజాన్ని నిరంతరం అధ్యయనం చేసి ఆర్థిక సామాజిక మార్పునకు తగిన ప్రత్యామ్నాయాలను శాస్త్రీయ కోణంలో వివరించారని అన్నారు.క్రమశిక్షణ నిరాడంబరత కలిగి ఆదర్శ కమ్యుని స్టుగా నిలిచిన ఏచూరి గారిని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత సామ్యవాద సమాజ స్థాపనకు కం కణ బద్దులు అవ్వా లని పిలుపునిచ్చారు ఈ సభలో ప్రజా వైద్యులు డాక్టర్ మో హన్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధు సూదన్ బాబు, టీఆర్ఎస్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనే యులు,జేఏసీ నాయకులు అతికూర్ రెహమాన్, ఎమ్మా ర్పీ ఎస్ జిల్లా అధ్యక్షుడు పోగుల రాజేష్, తెలంగాణ జన సమితి భద్రప్ప, దళిత ఐక్యవేదిక నాయకులు ఆర్ మోహన్, పాల మూరు అధ్యయన వేదిక కన్వీనర్ ఇక్బాల్ పాషా, బీఆర్ ఎస్పీ పల్లయ్య, టీఎమ్మార్పీఎస్ ఆశన్న, విశ్రాంత ఎంఈఓ స్వామి , సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దేవదాసు, జీ. రాజు,పరంజ్యోతి,ఉప్పేర్‌నరసింహ, ఈదన్న, రమేష్, ప్రజా నా ట్యమండలి కళాకారులు సుంకన్న, జిల్లా కార్యదర్శి ఆశ న్న, అధ్యక్షులు వలి, జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

మహిళల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడుదాం

- ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. అరుణ జ్యోతి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మహిళల హక్కుల సాధనకు విశాల ఐక్య ఉద్యమాలను చేపట్టాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఏ. అరుణ జ్యోతి పిలుపునిచ్చారు. ఆదివారం ఐద్వా జిల్లా 2 వ మహాసభలు అనంత కన్వేన్షన్ హాల్, గద్వాలలో ఏమేలమ్మ అధ్యక్షతన జిల్లా మహా సభలు ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలో ముఖ్య అతిథులుగా ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు పాల్గొని ఐద్వా జెండాను ఆవిష్కరించి మల్లు స్వరాజ్యం, చిట్యా ల ఐలమ్మ , ఎస్ఎస్ లక్ష్మీ దేవి మహనీయుల చిత్ర పటానికి పూలమాల వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మహిళలపై దాడులు పెరిగిపోతున్నయని విమర్శించారు. రాను రాను దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోతు ందని , ఇప్పటికే మహిళలకు భద్రతలేని పరిస్థితుల్లో ఉన్నామని,వరకట్నం వేధింపులు, హత్యలు, అత్యా చారాలు, చిన్నపిల్లలపై లైంగిక వేధింపులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకుకారణం సినిమాలు, సీరియల్స్ , రకరకాల వెబ్సైట్లు , బెల్ట్ షాపులు , డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాలతో మానవ సంబంధాలు దెబ్బతి నడం లాంటి సంఘటనలు పెరిగిపోతున్నాయని అ న్నారు. ప్రభుత్వాలు వీటిని అరికట్టేందుకు సమ గ్రమైన చట్టాలు చేయాలని అన్నారు.ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మదా మాట్లాడుతూ నడిగడ్డ ప్రాంతంలో మత్తుపదార్థాల దందా ఎక్కువైందని , దీంతో యు వత పెడదారులకు, చెడు వ్యసనాల అలవాటు పడు తున్నారన్నారు. మహిళలపై హత్యలు అత్యా చారాలు నానాటికి ఎక్కువ అవుతున్నాయని , జరుగు తున్న పరిణామాల పై ప్రభుత్వం బాధితుల పక్షాన నిలబడి వారికి మనోధైర్యాన్ని నింపి వారికి రక్షణ కల్పించాలని కోరారు. దోషులను కఠినంగా శిక్షించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో స్వేచ్ఛ, సమానత్వం హక్కుల పరిరక్షణకు మహిళలు ప్రజా ఉద్యమాల్లోకి రావాలని , వారికి అండగా ఐద్వా నిలుస్తుందన్నారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా నాయకులు పద్మ, ఐద్వా నాయకులు జయలక్ష్మి, రాధ, పావని, శివమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో విద్యవ్యవస్థ పాత్ర కీలకం : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సమాజంలో విద్య వ్యవస్థ పాత్ర కీలకం అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని రాంప్రసాద్ బ్యాంకెట్ హాల్‌లో ఆదివారం టీ ఆర్ఎస్ ఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ గుర్తి ంపు పొందిన ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపా ధ్యాయులకు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ముందుగా ప్రైవేటు స్కూల్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా సన్మానం పొం దుతున్న ఉపాధ్యాయులకు హార్దిక శుభాకాంక్షలు తెలి పారు. గద్వాల నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ముందుగా విద్యారంగం అభివృద్ధి చెందాలని అన్నారు.విద్యార్థి చదువుకోవడంతో జ్ఞానం, నియో జకవర్గంలో కొత్త కొత్త వ్యాపార సంస్థలు, ఉద్యో గాలు, టెక్నాలజీ పరంగా నూతనంగా అభివృద్ధి రావ డానికి అవకాశం కలుగుతుందన్నారు. ప్రైవేటు స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను చిన్న చూపు చూడడం సరైనది కాదని అన్నారు. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంలో ప్రస్తుతం విద్యార్థులకు ఇంగ్లీష్ బోధన,కంప్యూటర్ వంటి విద్యను విద్యార్థులకు అంది స్తున్నారన్నారు. ప్రైవేట్ స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల చిన్నచిన్న సమస్యలు ఉన్నాయని, వాటిని అసోసియేషన్ ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం సమావేశం నిర్వహించుకుని ఆ సమస్యలను పరిష్కరించుకునే విధంగా కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేకమైన శ్రద్ధ వహించి విద్యార్థుల భావి భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచి ంచారు. అప్పుడే గద్వాల నియోజకవర్గంలో విద్యా రంగంలో ముందు స్థానంలో ఉంటుందన్నారు. ఇటీ వలే ఒక ప్రైవేటు స్కూల్లో అనుకోకుండా జరిగిన సంఘటన పై ప్రైవేటు స్కూల్ టీచర్స్ ఉపాధ్యా యులు ఏకతాటిగా ఉన్నారో.. అదేవిధంగా భవిష్య త్తులో కూడా ప్రతి విషయంలో ప్రైవేటు స్కూల్ యాజమాన్యం ,ఉపాధ్యాయులు ఒక తాటిపై వచ్చి సమస్యలను పరిష్కరించుకునే విధంగా కృషి చేయా లని కోరారు. తనవంతు సహాయ, సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ విద్యా సంస్థల అధ్యక్ష,కార్యదర్శులు బాబు నాయుడు, బీచు పల్లి, మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, నాయ కులు కురమన్న, నరేందర్ రెడ్డి, జిల్లా ప్రైవేటు అసో సియేషన్ అధ్యక్షుడు బాబునాయుడు, గౌరవ అధ్యక్షుడు బీచుపల్లి, కార్యవర్గ సభ్యులు, ప్రిన్సిపాల్స్ ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

కన్నడ విద్యార్థులకు హాస్టల్లో అవకాశం కల్పించాలి

- గడినాడు కన్నడి సంఘం



క్రిష్టా : తెలంగాణ రాష్ట్ర గడినాడు కన్నడ ప్రాంతమైన కృష్ణా మండల విద్యార్థులకు కర్ణాటక రాష్ట్రంలో వసతితో పాటు పై చదువులకు అవకాశాలు కల్పిం చాలని గడినాడు కన్నడి సంఘం ఆదివారం కర్ణాటక రాష్ట్ర రాయచూర్ జిల్లాలో ఆ రాష్ట్ర చిన్న నీటి పారు దల, శాస్త్ర సాంకేతిక మంత్రి ఎన్ఎస్ బోసు రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రంలోని కర్ణాటక రాష్ట్రానికి సరిహద్దులో ఉన్న కృష్ణా మండల పరిసర ప్రాంతంలో కన్నడ మీడియం చదువుకుంటున్న విద్యార్థులపై చదువుకులకు రాయ చూరు, యాదగిరి, గుల్బర్గా తదితర ప్రాంతాలలో చదువుకోడానికి వచ్చిన విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర కుల, ఆదాయ పత్రాలను అనుమ తించాలని, అక్కడే చదువు కుం టున్న విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలను అందించాలని కోరారు. తెలంగా ణలోని కన్నడ పాఠశాలలను పరిరక్షిం చేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు ఉచిత బస్ పాసులను అందిం చాలని కోరారు. స్పందిం చిన మంత్రి ఈ విషయాన్ని ముఖ్యమంత్రితో చర్చించి తెలంగాణ రాష్ట్ర కన్నడ మీడియం విద్యార్థులకు న్యాయం చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపి నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గడి నాడ కన్నడిగా అధ్యక్షులు నిజాముద్దీన్, నాగభూషణ్, కార్యదర్శి రామలింగప్ప, పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన..
కాంగ్రెస్ నాయకులు

మల్దకల్ : మండల పరిధిలోని ఉలిగేపల్లి గ్రామానికి చెందిన మున్నూరు కాపు వెంకటొరెడ్డి , కుర్వ కర్రెప్ప మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ఆదేశానుసారం కాంగ్రెస్ మల్దకల్ మండల సీనియర్ నాయకులు బిజ్వారం శ్రీనివాస్ రెడ్డి, పెద్దపల్లి అల్వాల రాజశేఖరరెడ్డి, సద్దనోంపల్లి గోపాల్, టీపీసీసీ గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ జయన్న, వెంకటన్న, గోకారన్న, బ్రహ్మయ్య, లక్ష్మణ, బ్రహ్మయ్య, జాంపల్లి కపట్రాల వెంకట్రాములు, తిరుమలేష్, జంగిలన్న, పాపిరెడ్డి, చిన్న గోవింద్, జైపాల్, రాజు పాల్గొన్నారు.

నేడు అడ్మిషన్లకు చివరి తేదీ

నవతెలంగాణ - నారాయణపేట

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో న్యూ అడ్మిషన్ల కోసం విద్యార్థులకు సోమవారం చివరి తేదీ అని స్టడీ సెంటర్ సమన్వయకర్త భాస్కర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో మొదటి సంవత్సరం చేరేందుకు చివరి అవకాశం 30-9- 2024 అని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్టడీ సెంటర్ సమన్వయకర్త తెలిపారు.

నేడు డయల్ యువర్ డీఎం

నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట పట్టణ, కోస్గి పరిసర ప్రాంతాల ప్రజలకు తెలియజేయునది నేడు సోమవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డైల్ యువర్ డియం కార్యక్రమము నిర్వహించబడునని డిపో మేనేజర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఈ అవకాశమును ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సెల్ ఫోన్ నెంబర్ 7382826293 కు ఫోన్ చేసి తమ సమస్యలు, సలహాలు, సూచనలను తెలియ జేయవచ్చునని సూచించారు. కావున ఈ అవకాశమును ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

ఆలయ నిర్మాణానికి.. రూ. 30వేల విరాళం

నవతెలంగాణ - మల్దకల్ /గట్టు



మండలంలోని తాటికుంట గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సద్గురు గుడికల్లు అల్లీపీరా స్వామి వారి మందిర నిర్మాణానికి జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు బాసుహనుమంతు నాయుడు రూ. 30,000లను కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ అందజేత



నవతెలంగాణ - గట్టు

మండలంలోని చాగదోన మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎం వీ ఫౌండేషన్ విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు ఆట వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎంపీపీ మాట్లాడుతూవిద్యార్థులు చదువుతోపాటు ఆట,పాటలతో గడపాలన్నారు. ఈ ఆట వస్తువులను సక్ర మంగా వినియోగించుకొని, మళ్లీ పాఠశాలకు అప్పగించి మంచిగా చదువ కొని ఈ పాఠశాలకు, ఉపాధ్యా యు లకు, తల్లిదండ్రులకు పేరు తీసుకు రావా లన్నారు. ఈ ఆట వస్తువులను అంద జేసిన ఎం.వీ ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎంఈఓ నల్లారెడ్డి, పాఠ శాల ప్రధానోపాధ్యాయులు అయ్యస్వామి, ఎం వీ ఫౌండేషన్ వాలంటర్ తిమ్మప్ప, గ్రామస్తులు గుడిసె నరసిం హులు, కుమ్మరి శేషన్న, బడే సాబ్ గౌడ్, జయరాంగౌడ్, వీరన్న, హు స్సేనప్ప, సీసీ రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ హృదయ దినోత్సవం

ఇటిక్యాల - నవతెలంగాణ



ఎర్రవల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ (సీబీఎస్ఈ) స్కూల్ లో ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని 26 అంగుళాల హృదయ పటాన్ని చిత్రీకరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ హృదయ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జరుపు కుంటున్నట్లు తెలిపారు.గుండె ఆరోగ్యానికి మంచి జీవ నశైలీని ప్రోత్సహించడమే ప్రపంచ హృదయ దినోత్సవ ఉద్దేశం అని అన్నారు. గుండె ఆరోగ్యంగా ఉండాలంటే ఎప్పుడూ నవ్వుతూ వుండాలని, సౌ ్రైన ఆహారం, సరైన నిద్ర, ఒత్తిడీకి దూరంగా ఉండాలన్నారు.గుండె పరిరక్షణ చర్యలు తీసుకునేలా జాగ్రత్తలు వహించాలంటూ విద్యార్థులకు సూచనలు చ ేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , కరస్పాండెంట్ మధులిక గోవర్ధన్ రెడ్డి , ప్రిన్సిపాల్స్ నందిని కేని , వెంకటేశ్వరరావు , జీవశాస్త్ర ఉపాధ్యాయులు సతీష్‌కుమార్,ప్రవీణ్, హరిత , ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా నీలి శ్రీనివాస్

నవతెలంగాణ - ఇటిక్యాల



జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా నీలి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు పొంది. ఎస్ఏ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో గ్రంథాలయ చైర్మన్‌గా శ్రీనివాసులు నియమి తులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలం పూర్ తాలూకాకు ఎన్నో అభి వృద్ధి పథకాలను తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.